www.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 21 జూన్ 2024

స్టెప్పులేస్తున్న జానపదం


TAMMUD
తమ్ముడు
Director: P.A. Arun Prasad
Producer: Burugupalli Sivaramakrish


అల వైకుంఠపురములో...
SITTHARALA
SIRAPADU
FULL VIDEO SONG


SUDHAS MUSIC
ADITYA MUSIC
NAKKILEESU GOLUSU
1978
పలాస

స్టెప్పులేస్తున్న జానపదం

ఒకప్పుడు పాట అంటే జానపదమే..పల్లె ప్రజలు జీవన విదానం ఈ జానపదం. అప్పటి ప్రజలు తమ రోజు వారి పనులలో బాగంగా ఈ జానపదాలని ఆలపించేవారు. అందుకే "పాట పనితో పాటే పుట్టింది" అంటారు. అప్పటి ప్రజలు, వారి జీవన విధానం, వేషదారణ, సంస్కృతి, సంప్రదాయాల మేలవింపుతో జానపదాలు వాడుకలో ఉండేవి. చప్పట్లు.. లయబద్ధంగా ఆడించే కాలి అడుగుల శబ్దాలే సంగీతంగా వచ్చే జానపద పాటలు శ్రోతల గుండెల్లో చెరగని ముద్ర వేశాయి. అయితే రానురాను సంగీతంలో వచ్చిన మార్పు వల్ల జానపదాలకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ఆధునిక వాయిద్యాలు, పాశ్చాత్య సంగీత పోకడల ప్రభావంతో జానపదం మరుగున పడిండి. సినిమా పాటలు, వాటిలో వచ్చిన మార్పులు, వెస్టర్న్ మ్యూజిక్ మిక్సింగ్ వంటి వాటికి ప్రేక్షకులు కూడా సహజంగానే ఆకర్షితులైపోయారు. కొన్ని సినిమాలో అడపా, దడపా జానపద పాటలు వినిపించినా.. సినిమా పాటల ఆధిపత్యం మాత్రం ఎక్కువగా కనిపించేది. గత కొన్ని దశాబ్దాలుగా ఇదే కొనసాగుతూ వస్తుంది. అయితే ఇప్పుడు ఆ పద్ధతి పూర్తిగా మారిపాయింది.

తెలుగు సినిమాల్లో జానపదాల గేయాలను పెట్టుకునేంతగా మారిపోయింది. అందుకు నిదర్శనమే "సారంగా దరియ" పాట. ఈ మధ్యే విదుదలైన ఈ పాట జనాల్లో ఎంత క్రేజ్‌ని సంపాదించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. "లవ్ స్టోరీ" సినిమాలో బాగంగా వచ్చిన ఈ పాట విడుదలైన కొన్ని గంటల్లోనే కోట్ల వ్యూస్ సాధించి రికార్డ్ క్రియేట్ చేసింది. అంతే కాకుండా అల్లు అర్జున్ హీరోగా వచ్చిన "అలా వైకుంటపురంలో" సినిమాలో "రాములో..రాములా" అనే పాట చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. జానపదాల్లో ఎక్కువగా వినిపించే "రాములో..రాములా" అనే పదాలతో వచ్చిన ఈ పాట కుర్రకారుని ఒక ఊపు ఊపెసింది. ఇక "దిగు దిగు దిగు నాగా" పాట కూడా జానపదం నుంచి తీసుకున్నదే. అయితే వరుసగా వస్తున్న సినిమా పాటలన్నీ జానపదాల నుంచి స్ఫూర్తి పొందినవే అవడం.. అవి ఎక్కువగా వైరల్ అవ్వడం జానపద ప్రియులు హర్షించే విషయం. ఇందులో భాగంగా వచ్చిన పాటనే "నీ బుల్లీట్ బండెక్కి వచ్చేత్తపా", ఈ గీతం "మోహనా భూగారాజ్" ఆలపించారు. ఈ పాట విడుదలై చాలా కాలం అయినా.. ఈ మద్య నవ వధువు పెళ్ళి బరాత్ లో వేసిన స్టేప్పులతో ఈ పాటకి మంచి ఉపు వచ్చింది. ఇప్పుడు ఈ పాట సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఇవన్నీ చూస్తుంటే తెలంగాణ జానపదాల వైపు సంగీత ప్రియులు ఆకర్షితులు అవుతున్నట్లుగా కనిపిస్తుంది."

జనం పాట

జానపదం అంటే జనం పాట. జనాల నాలుక మీద నుండి పుట్టి అదే జనాల మధ్య ప్రాచుర్యం పొంది కొత్త కొత్త వాసనలు తనలో నింపుకొని విరాజిల్లే పాట. ఒకప్పుడు ఈ జానపద పాటలకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. కానీ కాలక్రమేణా జానపదాలు పల్లెలకు పరిమితం కాగా.. ఎప్పటికప్పుడు కొత్త కొత్తగా పుట్టుకొచ్చిన రికార్డింగ్ పాటలు ప్రజల మనసులకి ఎక్కేశాయి. కానీ, ఇప్పుడు మళ్ళీ పాత మట్టి వాసనే మన ప్రేక్షకులకు బంగారంలా కనిపించింది. అందుకే ఇప్పుడు జానపద పాటలకు మన వెండితెర మీద మంచి డిమాండ్ ఏర్పడుతుంది. జానపదానికి మళ్ళీ మన ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుంటే సినిమా మేకర్స్.. కిన్నెర కళాకారుడు మొగిలయ్య వంటి వారిని వెతికి మరీ పట్టుకొస్తున్నారు. జాపదానికి మన సినిమాకి సాన్నిహిత్యం ఈనాటిదేం కాదు. జానపదం అనగానే ఇప్పటి శ్రోతలకు, ప్రేక్షకులకు గున్నా గున్నా మామిడి.. రాములో రాములా పాటలే గుర్తుకు వస్తాయి. కానీ అంతకి మించిన భక్తి పాటలు, ఉద్యమ గీతాలు కూడా మన వెండితెరని దున్నేశాయి.

అల వైకుంఠపురములో
SITTHARALA SIRAPADU
FULL VIDEO SONG

'మొక్కజొన్నతోటలో ముసిరిన చీకట్లలో' (అదృష్టవంతులు).. 'లగ్గమెప్పుడ్రా మామా అంటే' (అమ్మమాట), 'మాయ చేసి పోతివిరో నాగులు' (జీవితం) పాటలు అప్పటి మన సినిమా జనాలకు ఎంత హుషారెత్తించాయో.. 'నందామయా గురుడ నందామయా' (పెద్దమనుషులు), 'శివశివమూర్తివి గణనాథ' (పెద్దమనుషులు), 'రామన్న రాముడు కోదండ రాముడు' (లవకుశ) వంటి జానపద పాటలు కూడా మన భక్తి ప్రేమికులకు ఇంకా గుర్తులుగానే మిగిలి ఉన్నాయి. నిజానికి ఈ జానపద సరుకు మన సినీ పరిశ్రమలో అప్పుడప్పుడు ఓ ఊపు ఊపేసి వెళ్తుంది.

Volga VIDEOS
జగపతి పిక్చర్స్ సమర్పించు



కొన్నేళ్ల కిందట 'లాలూ దర్వాజ లస్కర్ బోనాల్ పండగ' (మొండి మొగుడు పెంకిపెళ్లాం), 'తాటిచెట్టు ఎక్కలేవు.. తాటికల్లు తెంపలేవు (తమ్ముడు)', 'బైబైయ్యే బంగారు రమణమ్మ' '(ఖుషి) వంటి జానపదాలు మెరుపులా వస్తే 'మాయదారి మైసమ్మో' (కాలేజ్), 'నాంపల్లి టేషను కాడ రాజలింగో', 'హే లిగజిగిడి లంబాణి', 'ఎర్రజెండెర్రజెం డెన్నీ యలో', 'బండెనక బండి కట్టి', 'జంజంబల్ మర్రి వేయికాళ్ల జెర్రి', 'గాజులోళ్లమే పిల్లా మేము' అంటూ మరోసారి సినిమాకు తామెంత అవసరమో గుర్తుచేశాయి. ఈ ఆ మధ్య మళ్ళీ కాస్త అవసరం లేదని మన సినిమా వదిలేసిన జానపదం ఈ మధ్య మళ్ళీ ఓ పూనకంలా వచ్చి చేరింది. 'పలాస' సినిమాతో నాది నక్కిలీసు గొలుసు అంటూ అసిరయ్య మొదలు పెట్టిన పాటతో మళ్ళీ జానపదాలు ఊపు మీదున్నాయి. 'కాటమరాయుడా కదిరి నర్సింహుడా' (అత్తారింటికి దారేది), పెంచలదాసు రాసి పాడిన 'దారి చూడు దమ్ము చూడు' (కృష్ణార్జున యుద్ధం) మల్టీప్లెక్స్ ప్రేక్షకుల నోళ్ళలో కూడా అవలీలగా దొర్లుతుంటే మిగతా సినీ మేకర్స్ కూడా వీటిపై దృష్టి పెట్టారు. అలానే 'ఆగట్టునుంటావా' (రంగస్థలం), 'గున్నా గున్నా మామిడి' (రాజా ది గ్రేట్), 'బావొచ్చాడోలమ్మ' (పలాసా), 'వస్తానంటివో పోతానంటివో' (శ్రీకారం) నుండి 'సారంగ దరియా' శేఖర్ కమ్ముల 'లవ్‌స్టోరీ', 'దిగు దిగు దిగు నాగ' వరుడు కావలెను వంటి రాబోయే సినిమాల వరకు కూడా జానపదం కొత్త ఒరవడిగా దూసుకొస్తోంది. మరోసారి 'భీమ్లా నాయక్'లో పవన్, త్రివిక్రమ్ తమకి కలిసొచ్చిన జానపదంతోనే బోణీ కొట్టడంతో నో డౌట్ ట్రెండు మారినా.. జానపదానికున్న ఒరిజినాలిటీ ఝల్లుమంటూనే ఉంటుంది.

పల్లె పాటలు సినిమాల్లో ప్రత్యక్షం

ఒక సన్నివేశానికి అనుగుణంగా కవి స్పందించినప్పుడు పుట్టేది సినిమా పాట. దీనికి కొన్ని కొలతలు.. లెక్కలు ఉంటాయి. జన పదాల భావాలలోనుంచి పుట్టేది జానపద గీతం. ఇవి మనుషుల మనసు లోతుల్లోనుంచి వచ్చే స్వచ్ఛమైన భావాలకు ప్రతిరూపం. వీటికి కొలతలు.. లెక్కలు ఉండవు. ప్రజా బాహుళ్యంలో ప్రచారం పొందుతాయి. ప్రతి వ్యక్తి పెదవులపైనా ఆడతాయి. బహుశా అందుకే చాలా కాలంగా సినీ రచయితలు జానపదాల పల్లవులను తీసుకొని వాటిని తమ సన్నివేశాలకు అనుగుణంగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఇలా చేసే ప్రతి ప్రయత్నంలోను విజయ వంతమవుతున్నారు. ఈ మధ్య కాలంలో జానపద బాణీల ఆధారంగా విడుదలయిన ఏ గీతాన్నైనా తీసుకోండి. యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్ ఉంటాయి. వెంటనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించటం ఈ పాటల ప్రధాన లక్షణం. అంతే కాకుండా అప్పటికే ఒక ట్యూన్ ప్రచారం ఉంటుంది కాబట్టి దానికి మెరుగులు దిద్ది అందచేయటం కూడా సంగీత దర్శకుడికి సులభమవుతుంది. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో జానపద గీతాలను చాలా పొదుపుగా మాత్రమే ఉపయోగించేవారు. పెద్ద పెద్ద హీరోల చిత్రాలలో జానపద బాణీల సంఖ్య తక్కువగానే ఉండేది. దాశరథి రంగాచార్య రాసిన చిల్లరదేవుళ్ల నవల ఆధారంగా అదే పేరుతో వచ్చిన సినిమాలో జానపద గీతాలైనా.. 'రంగుల కల' సినిమాలో గద్దర్ పాడిన బండెనక బండి కట్టి.. పాట అయినా విపరీతంగా పాపులర్ అయ్యాయి.

కానీ ఆ సమయంలో ఇంటర్నెట్ లేకపోవటం.. జానపద గీతాలు కేవలం క్యాసెట్ల రూపంలో మాత్రమే ప్రచారంలో ఉండటంతో సినీ సంగీత దర్శకుల దృష్టి వీటిపై పడలేదనే చెప్పాలి. భక్తకన్నప్ప చిత్రంలోని 'ఎన్నియలో.. ఎన్నియలో చందమామ' పాట జానపద బాణే అయినా చరణాలన్నీ కొత్తగా రాసినవే! ఇక కొత్త తరం సంగీత దర్శకులలో మళ్లీ ఈ జానపద ఒరవడిని ప్రవేశపెట్టిన వారిలో ఆర్.పి. పట్నాయక్‌ను, విప్లవ సినిమాల ఆర్. నారాయణమూర్తిని ప్రముఖంగా చెప్పాలి. ఆర్.పి. సంగీత దర్శకత్వంలో వచ్చిన ఉత్తరాంధ్ర జానపద గీతం– "గాజువాక పిల్ల మేము గాజులోళ్లం కాద"– సంచలనాన్ని రేకెత్తించింది. ఇక ఆర్.నారాయణమూర్తి తీసిన ప్రతి సినిమాలోను రెండు మూడు జానపదగీతాలు తప్పనిసరిగా మనకు వినిపిస్తాయి. ఆ తర్వాత అడపదడపా కొన్ని పాటలు వచ్చినా– అత్తారింటికి దారేది సినిమాలోని 'బేట్రాయి సామి దేవుడ' పాట వల్ల జానపద పాటలకు కొత్త క్రేజ్ వచ్చింది. ఈ మధ్యకాలంలో వచ్చిన– నాయుడోల్లింటి కాడ (బ్రహ్మోత్సవం), 'సిత్తరాల

3వ పేజీ తరువాయి...

(కవర్ స్టోరీ)

2వ పేజీ తరువాయి...

సిరపడు', రాములో రాములా (అల వైకుంఠపురములో), 'వాని ఎద మీద ఉండేటి గమగమ' (ఇస్మార్ట్ శంకర్), 'ఎన్నియాలో ఎన్నియాలో'(రాజా ది గ్రేట్), 'ఓ ముద్దు పెట్టవే జిగేలు రాణీ'(రంగస్థలం) మొదలైన పాటలన్నింటినీ ప్రేక్షకులు ఆదరించారు. దీనితో ప్రతి సినిమాలోను ఒక జానపద గీతాన్ని తప్పనిసరిగా ఉండేలా చూసుకుంటున్నారు. యూట్యూబ్ ప్రతి పల్లెకు విస్తరించిన తర్వాత వందల సంఖ్యలో గాయనీగాయకులు జానపద గీతాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. వీటిలో బాగా పేరు పొందిన పాటలు కొన్ని సినిమాల్లో కూడా ప్రత్యక్షమవుతున్నాయి.

వివాదాలు కూడా..

జానపద గీతాల్లో కొంత భాగాన్నీ, లేకపోతే పల్లవిని మాత్రం తీసుకుని రాసిన సినిమా పాటలు తెలుగులో ఎన్నో ఉన్నాయి. కొన్ని జానపద గీతాలను కవులు తమ ఖాతాలోకి వేసుకుంటే, మరి కొంతమంది మాత్రం నిజాయితీగా తమ పాటకు ఏ జానపద గీతం మూలమో పేర్కొంటూ క్రెడిట్ ఇస్తుంటారు. డాక్టర్ సి.నారాయణరెడ్డి, వేటూరి వంటి ప్రముఖ గేయరచయితలు జానపద గీతాల నుంచి స్ఫూర్తి పొంది, అద్భుతమైన పాటలు ఎన్నో రాశారు. అయితే ఈ మధ్యకాలంలో జానపద గీతాలలో చరణాలను మార్చటం కూడా వివాదాస్పదమవుతోంది. గతంలో రాజమౌళి రూపొందించిన 'మగధీర' చిత్రంలోని ఓ పాటలో 'ఏం పిల్లడో ఎల్లమొస్తవా' అనే పల్లవిని వాడినందుకు గీత రచయిత వండపండు అభ్యంతరం చెప్పారు. ఇది ఒక చిన్నపాటి వివాదంగా మారి సమసిపోయింది. ఇక తాజాగా 'లవ్‌స్టోరీ' చిత్రంలోని 'సారంగ దరియా' పాట పల్లవి కూడా వివాదానికి దారి తీసింది. ఈ వివాదం కూడా ముదరకముందే సమసిపోయింది. జనపదం ఉన్నంత కాలం జానపదం ఉంటుందనేది ఒక నానుడి. అయితే ఒకప్పుడు ఇది కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యేది. కానీ టెక్నాలజీ పుణ్యమాఅని జానపదం కూడా విశ్వవ్యాప్తమవుతోంది.

జానపదానికి పెద్ద పీట

దాశరథి రంగాచార్య రాసిన 'చిల్లర దేవుళ్లు' ఆధారంగా అదే పేరుతో రూపుదిద్దుకొన్న చిత్రంలో జానపద గీతాలకు పెద్ద పీట వేశారు. 1936-42 మధ్య కాలంలో తెలంగాణలోని ఓ చిన్న పల్లెటూరులో ఈ నవలానేపథ్యముంటుంది. అందువల్ల తెలంగాణ మాండలీకానికి చెందిన నాలుగు జానపద గీతాల్ని ఈ సినిమాలో ఉపయోగించారు. 'గుడిసెనక గుడిసెదాన', 'లచ్చి బొమ్మా జరా చూసుకొని తిరుగమ్మా', 'శ్రీలక్ష్మి నీ మహిమలు', 'ఏటికేతంబట్టి ఎయిపుట్లు పండించి'.. అంటూ సాగే ఈ పాటలు సంగీత ప్రియుల్ని అలరించాయి. జానపద గీతాల్ని ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకొన్న చిత్రం ఇదేనని చెప్పాలి. ఆ తర్వాత రాజన్న సినిమాలో కూడా మనకు అనేక జానపద బాణీలు కనిపిస్తాయి.

హిందీ వరస

జమీందారుగారి అమ్మాయి' (1974)చిత్రంలో ఓ కామెడీ గీతం ఉంది. 'మంగమ్మా నువ్వు ఉతుకుతుంటే అందం' అని. ఇది కూడా జానపద గీతమే. అయితే ఆ సమయంలో పాపులర్ హిందీ గీతం 'హమ్‌తుమ్ ఏక్ కమరేమే '(బాబీ) బాణీ తీసుకుని ఈ పాటకు రూపకల్పన చేశారు. రాజబాబుపై చిత్రీకరించిన ఈ పాట ఇప్పటికీ హిట్టే. గ్రామీణ జీవిత స్వచ్ఛతకు అద్దం పట్టే గీతాలు అనేక రూపాల్లో ఉన్నాయి. వలపు పాటలు, మహిళల పాటలు, పిల్లల పాటలు, పని పాటలు, నవ్వుల పాటలు, సరసాల పాటలు, తత్వాలు, మేలుకొలుపులు... ఇవన్నీ కూడా జానపదాలే!

అప్పుడు.. ఇప్పుడు

ఒకప్పుడు సినిమాల్లో తెలంగాణ జానపదాలు అంటే అప్పట్లో నిజాంకు వ్యతిరేకంగా విప్లవాల నేపథ్యంలో తీసిన వీర తెలంగాణ సినిమాలో వచ్చిన "బండి ఎనక బండిగట్టి పదహారు బండ్లుగట్టి ఏ బండ్లో వస్తవు కొడుకో నైజామ్ సర్కరోడా" పాట. ఈ పాట అప్పట్లో చాలా జనాదరణ పొందింది. ఆ తరువాత ఎర్రమల్లెలు చిత్రంలో గీత రచయిత సాహితీ గారు రాసిన "నాంపల్లి స్టేషన్ కాడా రాజలింగో" మరియు "లాలూ దర్వాజ లష్కర్ బోనాల పండకు వస్తానని రాకపోతివి" అన్న తెలంగాణ జానపద గేయాలు కూడా చాలా విజయవంతమయ్యాయి. అదే విధంగా కాలేజీ సినిమాలో వచ్చిన " మైసమ్మో మైసమ్మ మాయదారి మైసమ్మ నను గాబరా బెట్టి గాయబు గాకే మైసమ్మ " పాట కూడా బాగానే పాపులర్ అయింది. దర్శకుడు ఎన్ శంకర్ ఎన్కౌంటర్ మూవీలో తానే స్వయంగా రాసిన "ఎనుకొచ్చే ఆవుల్లారా ఎర్ర ఆవుల్లారా " అన్న పాట,ఆ తర్వాతి కాలంలో తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో వచ్చిన జై బోలో తెలంగాణ సినిమాలో గాయకుడు గద్దర్ రాసి పాడిన "అమ్మా తెలంగాణమా నాలుగు కోట్ల ప్రాణమా" పాట ప్రజల్లో చైతన్యం నింపిందని చెప్పవచ్చు. తరువాత అడపా దడపా కొన్ని జానపద గీతాలు వచ్చినా అంతగా ప్రాచుర్యం సంతరించుకోలేదనే చెప్పాలి. ఈ మధ్య కాలంలో సినిమాల్లో తెలంగాణ జానపదాలు సందడి చేస్తున్నాయి. ఒకప్పుడు సినిమాల్లో తెలంగాణ పాటలు,మాటలు చాల అరుదుగా ఉండేవి. మహా అయితే ఒకటో రెండో ఉండేవి .ఒకవేళ సినిమాల్లో తెలంగాణా యాసను వాడిన కేవలం హాస్యము కోసమే అన్నట్లు ఉండేది.లేదంటే విలన్ పాత్రలకు మాత్రమే పరిమితమయ్యేది, కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. సినిమాలో ఆరు పాటలు ఉంటె ఆరు కూడా తెలంగాణ జానపదాలు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక విధంగా చెప్పాలంటే తెలంగాణ జానపదాల శకం మొదలైందని చెప్పవచ్చు. మహాత్మా సినిమాలో "నీలపూరి గాజుల ఓ నీలవేణి నిలుచుంటే కృష్ణవేణి" అన్న పాటతో వెండితెరకు పరిచయమైన గీతరచయిత కాసర్ల శ్యామ్. ఈ మధ్య ఈయన పాట లేనిదే సినిమాలు ఉండటం లేదంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.అల వైకుంఠపురంలో చిత్రంలో తెలంగాణ పల్లెల్లో సరదాగా అనుకునే ఉతపదం హుక్ లైన్ గా తీసుకుని "రాములో రాములా నా పానం తీసిందిరో" అంటూ రాసి తెలుగు సినిమాల్లో జానపద పాటల ట్రెండు తీసుకొచ్చారు. దాని తర్వాత దసరా మూవీ లో "చంకీల అంగీ వేసి ఓ వదిన చాకు లెక్క ఉండేటోడే "అని రాసిన సాంగ్ ఇప్పుడు పెద్ద హిట్. ఈ మధ్య వచ్చిన దసరా, బలగం మూవీల్లో అన్ని పాటలు ఈయనే రాయడం విశేషం. బలగం మూవీలో అన్ని జానపద పాటలే అందులో "బల రామ నర్సయ్యో బల రామ నర్సయ్యో" మరియు గాయకురాలు మంగ్లీ పాడిన "ఊరు ఊరు పల్లెటూరు" పాటలు మాత్రం ప్రేక్షకుల మన్ననలు పొందింది అని చెప్పవచ్చు. దాసరి నారాయణరావు గారి దర్శకత్వంలో సుద్దాల అశోక్ తేజ గారు రాసిన ఒసేయ్ రాములమ్మ సినిమాలో అన్ని పాటలు కూడా తెలంగాణ జానపద నేపథ్యంలోనే సాగుతాయి. అందులో "ఇంతి ఏ ఇంటి దానివే " అదేవిధంగా "కడవ మీద కడవ పెట్టి కడిలెంచేనావమ్మ ఓ ఒసేయ్ రాములమ్మ" పాటలకు చాలా వరకు పేరొచ్చింది.ఆ తరువాత మళ్ళీ ఈ మధ్య కాలంలో సుద్దాల అశోక్ తేజ గారు రాసిన ఫిదా సినిమాలో "వచ్చిండే వచ్చిండే మెల్ల మెల్లగ వచ్చిండే" పాట అదే శేఖర్ కమ్ముల దృకత్వంలో వచ్చిన లవ్ స్టోరీ మూవీలో కూడా "దాని కుడి భుజం మీద కడవ దాని కుత్తెపు రైకలు మెరియా దాని పేరే సారంగ దరియా" పాట చాలా పెద్ద హిట్ అయింది. ఈ పాట వివాదాన్ని కూడా మూటకట్టున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన రంగస్థలం సినిమాలో జానపద నేపథ్యముగల "ఎంత సక్కగున్నవే లచ్చిమి ఎంత సక్కగున్నవే " పాటను రాసిన రచయిత చంద్రబోస్ కూడా ప్రేక్షకుల మనసును చూరగొన్నాడు. అదేకాకుండా తెలంగాణ యాస లో "నాటు నాటు " అంటూ తెలంగాణ మాస్ పదాలతో పాటను అల్లి దేశం గర్వించదగిన ఆస్కార్ అవార్డ్ సాధించాడు. ఇలా తెలుగు చిత్ర సీమలో ఈ జానపద గీతాల హవా ఇలాగే కొనసాగి శ్రోతల మనసులు రంజిపచేయాలని కోరుకుందాం.

పాట్ హిట్.. బొమ్మ ఫట్

తెలుగులో కొన్ని సినిమాల్లో ఒక్క సాంగ్ తో ఊపేసినవీ ఉన్నాయి. మరికొన్ని అన్ని పాటలూ హిట్ అయినవీ ఉన్నాయి. అలాంటి సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. ఇది ఆ మూవీ మేకర్స్ కు ఒక రకంగా మింగుడు పడనివే అని చెప్పాలి. మ్యూజికల్ హిట్ అయిన సినిమాలు బాగుంటాయన్న గ్యారెంటీ లేదని చెప్పడానికి ఈ సినిమాలే నిదర్శనం. రామ్ చరణ్ నటించిన ఆరెంజ్ మూవీలో అన్ని పాటలూ హిట్టే. హ్యారిస్ జైరాజ్ ఈ మూవీకి మ్యూజిక్ కంపోజ్ చేశాడు. ప్రతి పాటా పదే పదే వినాలనిపించేలా ఉన్నా.. సినిమా మాత్రం దారుణంగా ఫ్లాపయింది. ఈ మూవీ తీసిన నాగబాబు అప్పుల పాలయ్యాడు. అయితే ఇదే మూవీ రీరిలీజ్ లో మాత్రం హిట్ కావడం విశేషం. మహేష్ బాబు, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన వన్ నేనొక్కడినే సినిమాలో పాటలన్నీ చాలా బాగున్నాయి. కానీ బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఈ మూవీ పెద్దగా ఆడలేదు. దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ ఇప్పటికీ ఓ సెన్సేషనే. పవన్ కల్యాణ్ నటించిన గుడుంబా శంకర్ మూవీ సాంగ్స్ ఈ రోజు విన్నా కూడా చాలా ఫ్రెష్ గా అనిపిస్తాయి. మణిశర్మ చేసిన మ్యాజిక్ అలాంటిది. కానీ ఈ మూవీ మాత్రం ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇక పవన్ మూవీయే అజ్ఞాతవాసిలో బయటికి వచ్చి చూస్తే సాంగ్ కూడా బాగా హిట్ అయింది. కానీ మూవీ మాత్రం పవన్ కెరీర్లోనే అతి పెద్ద డిజాస్టర్‌గా మిగిలిపోయింది. ప్రభాస్ నటించిన చక్రం, ఆదిపురుష్ సినిమాల పరిస్థితీ అదే. చక్రం మూవీలో జగమంత కుటుంబం పాట ఎవర్ గ్రీన్ హిట్. కానీ సినిమా దారుణంగా బోల్తా పడింది. ఇక ఆదిపురుష్ లోనూ రామ్ సీతారామ్, జై శ్రీరామ్ పాటలు బాగా హిట్టయ్యాయి. కానీ సినిమా మాత్రం దారుణంగా బోల్తా పడి భారీ నష్టాలను మిగిల్చింది. రాధేశ్యామ్ లోని ఈ రాతలే సాంగ్ కూడా బాగా హిట్టయినా ఈ సినిమా బాక్సాఫీస్ పరిస్థితేంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మహేష్ బాబు నటించిన సైనికుడు మూవీలోని ఓరుగల్లుకే పిల్లా సాంగ్ ఓ ఊపు ఊపేసింది. కానీ ఈ సినిమా మహేష్ కెరీర్లో అతి పెద్ద డిజాస్టర్. ఈ పాటను కూడా మణిశర్మే కంపోజ్ చేశాడు.

అదే పాట.. హంగు మారుతుంది

పల్లెల్లో.. పనిచేస్తూ పాడుకునే పాటలు మస్తుగుంటాయ్. అలాగే పండుగలలో తీన్మార్ వేసుకుంటూ ఆలపించే గేయాలకు చిన్నపిల్లలు సైతం కాలు కదపాల్సిందే. అటువంటి జానపద గేయాలు కమర్షియల్ హంగులు జోడించుకుంటే.. వెండితెరపై వినిపిస్తే.. మరింత బాగుంటాయి. అలాహిట్ అయిన జానపదగేయాలపై ఫోకస్..

గున్న గున్న మామిడి

ఈ మధ్య ఏ వేడుకయినా గున్న గున్న మామిడి సాంగ్ ప్లే చేయకుండా ముగింపు పలకడం లేదు. స్థానిక డీజేలు ఈ గేయానికి ఫాస్ట్ బీట్ జోడించి ముసలి వాళ్ళచేతకూడా స్టెప్పులు వేయించారు. ఈ పాటని మన మాస్ మహారాజ్ రవితేజ్.. తన రాజా ది గ్రేట్ మూవీలో పెట్టి హిట్ కొట్టారు.

కాటమరాయుడా..

రాయలసీమలో పుట్టిన కాటమరాయుడా.. కదిరి నరసింహుడా అనే జానపద గేయం.. అత్తారింటికి దారేదికి ముందే చాలామందికి తెలుసు. దానిని పవన్ కళ్యాణ్ పాడడంతో అందరికీ తెలిసింది. సూపర్ హిట్ అయింది.

పెద్ద పులి

తెలంగాణ సంస్కృతిలో భాగం "పెద్ద పులి" పాట. ఈ పాటని చల్ మోహన్ రంగ.. సినిమాలో నితిన్ సరికొత్త మ్యూజిక్ జోడించి అల్లాడించారు.

మాయదారి మైసమ్మ

బోనం ఎత్తితే మాయదారి మైసమ్మ పాట ప్లే కావాల్సిందే. ఎంతోమంది జానపదగాయకులు దీనిని ఆలపించారు. కాలేజీ సినిమాలో ఈ పాట ఉర్రూతలూగించింది.

నీలపోరి గాజుల

శ్రీకాంత్ నటించిన మహాత్మ మూవీ లో "నీలపోరి గాజుల" అనే పాట బాగా హిట్ అయింది. పాపులర్ అయిన జానపద గేయాల్లో ఇదికటి. వెండితెర పైనా కూడా మరింత ప్రజాధారణ అందుకుంది.

అత్తరు సాయిబో రారా

సరదాగా నవ్వులు పండించడానికి వీధి కళాకారులూ పాడుకునే ఈ జానపద గేయాన్ని రాజేంద్ర ప్రసాద్ ఆల్ రౌండర్ సినిమాలో వాడి మరింత పాపులర్ చేశారు.

కోడిపాయే లచ్చమ్మది

జానపద గేయాల పోటీలు ఎక్కడ జరిగినా తప్పకుండా వినిపించే పాట "కోడిపాయే లచ్చమ్మది". ఈ గేయానికి సినీ సంగీతాన్ని జోడించి ఇష్క్ మూవీ లో నితిన్ వాడుకున్నారు. విజయం అందుకున్నారు.

దారి చూడు

పెంచల్ దాస్ అనే ఒక తెలుగు జానపద గాయకుడు పాడాడు మరియు దీనిని హిప్హాప్ తమిజా స్వరపరిచారు. ఇ పాట లిరిక్స్ కూడా పెంచల్ దాస్ ఎహ్ రాసాడు. ఈ సాంగ్ స్పెషాలిటీ ఏంటంటే ఫస్ట్ పెంచల్ దాస్ పాడిన తర్వాత, హిప్ హాప్ తమిళ మ్యూజిక్ కంపోజ్ చేసాడు, ఎందుకంటే పెంచల్ దాస్ స్టూడియోలో పాడాలంటేనే భయపడ్డాడు.

ఆ గట్టునుంటావా

ఈ పాట గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇది దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసాడు, ఇది చాలా సూపర్ హిట్ అయింది. ఈ పాట పాపులర్ ఫోక్ సింగర్ శివ నాగులు పాడాడు, కానీ సినిమా మాత్రం డీఎస్పీ వాయిస్ ఉంటుంది. శివ వాయిస్ ఉంటుంది. ఇది కొంచెం వివాదం కూడా సృష్టించింది అనుకోండి.

కొడకా కోటేశ్వర్ రావు

అజ్ఞాతవాసి సినిమాలోని ఈ పాట మన పవన్ కళ్యాణ్ పాడారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం మరియు అనిరుధ్ సంగీతం చేసాడు. ఈ సినిమా హిట్ అవకపోయిన, పాట మాత్రం చాలా పాపులర్ అయింది.

బొంభాట్

రాహుల్ సిప్లిగంజ్ పాడిన ఈ పాట, మణి శర్మ కంపోజ్ చేసారు మరియు ఇ లిరిక్స్ కాసర్ల శ్యామ్ రాసారు. సినిమా ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయిన ఈ పాట మాత్రం చాలా హిట్ అయింది.

అద్దిర బన్నా

అనూప్ రూబెన్స్ స్వరపరిచిన ఇది స్వచ్ఛమైన తెలుగు జానపద పాట. నాగార్జున నటించిన ఈ పాటను యువ గాయకులు అనుదీప్, సంపత్, ప్రకాష్, లోకేష్, అరుణ్ ధనుంజయ్ మరియు రఘురామ్ పాడారు.

రాములో రాముల – అలా వైకుంఠపురంలూ

తెలంగాణా యస థో కుడినా ఫోక్ టచ్ ఉన్న లిరిక్స్‌ని తీసుకుని శ్యామ్ కాసర్ల రాసిన ఈ సాంగ్‌కి.. రాక్ ఫ్యూజన్ యాడ్ చేసి థమన్ ఇచ్చిన ట్యూన్ సాంగ్‌ని నెక్స్ట లెవెల్‌కి తీస్కెళ్లింది.

సీతారాల సిరపాడు

ఇక ఒక క్లైమాక్స్‌ని ఇలా కూడా తీయొచ్చు అని ప్రూవ్ చేసారు త్రివిక్రమ్ గారు ఈ ఫోక్ సాంగ్‌తో. అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి సినిమాల్లో జానపద పాటలు పెట్టిన మన గురు జీ ఈ చీర శ్రీకాకుళం యాసతో పాట ట్రై చేసాడు మరియు అది చాలా హిట్ అయింది.

– పర్వీన్ బాబీ

‘కల్కి 2898 ఎడి’ లో పార్ట్ అవ్వడం గ్రేట్ హానర్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తన విజన్‌తో మహా అద్భుతంగా తీశారు

- ✳ నాగ్ అశ్విన్ ఎక్స్ ట్రార్డినరీ మ్యాన్. కల్కి ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు: ఉలగ నాయగన్ కమల్ హాసన్
- ✳ అమితాబ్ బచ్చన్ సర్, కమల్ సర్ లాంటి గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేయడం.. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం: రెబల్ స్టార్ ప్రభాస్
- ✳ కల్కి వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. కంప్లీట్ న్యూ వరల్డ్. డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన మ్యాజిక్ ఇది: హీరోయిన్ దీపికా పదుకొణె

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ ‘కల్కి 2898 ఎడి’, విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన ఈ విజువల్ వండర్ లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్ తో గ్లోబల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్ కి గ్రౌండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. ‘భైరవ అంథమ్’ ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ అఫ్ ది ఇయర్ గా టాప్ చార్ట్ లో వుంది. ఈ మల్టీలింగ్వెల్, మైథాలజీ -ఇన్స్ స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముంబై లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ లో కల్కి టీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ.. కల్కి 2898 ఎడి’ లో పార్ట్ అవ్వడం గ్రేట్ హానర్. ట్రూలీ వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. ఇది ఓ కొత్త ప్రపంచం. ఇలాంటి సినిమా గతంలో ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి సినిమాని అలోచించిన నాగ్ అశ్విన్ కి, టీం అందరికీ అభినందనలు. నాగి ఈ కథ చెప్పినపుడు చాలా ఆశ్చర్యపోయాను. అసలు ఏం డ్రింక్ చేస్తే ఇలాంటి కథని అలోజించగలిగాడనిపించింది. ఇందులో వున్న విజువల్స్ అన్ బిలివబుల్. ఇలాంటి ఫ్యుచరిస్టిక్ ప్రాజెక్ట్ ని తీయడం మహా అద్భుతం. తను అనుకున్న విజన్ ని వండర్ ఫుల్ గా స్క్రీన్ పై ప్రజెంట్ చేశారు. కల్కి ఎక్స్ పీరియన్స్ ని ఎప్పటికీ మర్చిపోలేను’ అన్నారు



ఉలగ నాయగన్ కమల్ హాసన్ మాట్లాడుతూ.. నాగ్ అశ్విన్ మా గురువు గారు బాలచందర్ గారిలా ఆర్డీనరిగా కనిపించే ఎక్స్ ట్రార్డినరీ మ్యాన్. తన ఐడియాని అద్భుతంగా ప్రజెంట్ చేసే నేర్పు నాగ్ అశ్విన్ కి వుంది. ఇందులో బ్యాడ్ మ్యాన్ గా ప్లే చేస్తా. ఇట్స్ గోయింగ్ టు బి ఫన్. నాగ్ అశ్విన్ చాలా డిఫరెంట్ గా ప్రజెంట్ చేశారు. నా ఫస్ట్ లుక్ చూసి సర్ ప్రైజ్ అయినట్లే సినిమా చూసి కూడా చాలా సర్ ప్రైజ్ అవుతారు’ అన్నారు

రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ.. గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దత్తు గారు, నాగీ గారికి థాంక్ యూ. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం. అమితాబ్ గారు కంట్రీ మొత్తం రీచ్ అయిన ఫస్ట్ యాక్టర్. కమల్ సార్ సాగరసంగమం చూసి కమల్ హాసన్ గారి లాంటి డ్రెస్ కావాలని మా అమ్మని అడిగాను. అలాగే ఇంద్రుడు చంద్రుడు చూసి కడుపులో క్లాత్ చుట్టుకొని ఆయనలానే యాక్ట్ చేసేవాడిని. అలాంటి లెజెండ్స్ తో యాక్ట్ చేయడం అన్ బిలివబుల్. అలాగే దీపిక ఇంటర్నేషనల్ లెవల్ కి రీచ్ అయిన స్టార్. దీపికతో నటించడం బ్యూటీఫుల్ ఎక్స్ పీరియన్స్. అందరికీ థాంక్ యూ’ అన్నారు.

హీరోయిన్ దీపికా పదుకొనే మాట్లాడుతూ.. కల్కి వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. కంప్లీట్ న్యూ వరల్డ్. డైరెక్టర్ నాగీ క్రియేట్ చేసిన మ్యాజిక్ ఇది. యాక్టర్ గా ప్రొఫెషనల్ గా ఇది అద్భుతమైన ఎక్స్ పీరియన్స్. నాగీ జీనియస్. తన విజన్ చాలా క్లియర్ గా వుంటుంది. సినిమాని అద్భుతంగా తీశారు’ అన్నారు. ప్రొడ్యూసర్ అశ్విని దత్ మాట్లాడుతూ.. అమితాబ్ బచ్చన్ గారు, కమల్ హాసన్‌గారు, ప్రభాస్, దీపిక నలుగురూ ఇక్కడ వుండటం, అందరి సమక్షంలో ఈ ఈవెంట్ జరుపుకోవడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా గ్రేట్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను’ అన్నారు. ‘కల్కి 2898 ఎడి’ యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

మోస్ట్ అవైటెడ్ 2024 చిత్రం ‘కల్కి 2898 ఎడి’ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జూన్ 19న ముంబైలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో లెజెండ్స్ పాల్గొన్నారు. అలాగే ఈ సైన్స్ ఫిక్షన్ సినిమా కోసం రాజీ అన్నదే లేకుండా పెట్టుబడుల్ని సమీకరించిన నిర్మాత అశ్వనిదత్ కి సముచిత గౌరవం దక్కిందని చెప్పాలి. 50 ఏళ్ల వైజయంతీ మూవీస్ వ్యవస్థాపకుడు, చిత్ర నిర్మాత సి అశ్వని దత్ ఈ వేదికపై ఎమోషనల్ గా కనిపించారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె సహా ఇతర తారాగణం టెక్నీషియన్లు ముంబై ఈవెంట్లో పాల్గొన్నారు. వేదికపై అమితాబ్ స్పీచ్ తో పాటు ఆయన వినయం ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఒకానొక సమయంలో నిర్మాత అశ్వనిదత్ కాళ్లకు మొక్కారు అమితాబ్. ఇది అహూతులను ఆశ్చర్యపరిచింది. కల్కి 2898 ఎడిలో మొదటి టిక్కెట్టు ను అమితాబ్ బచ్చన్ కొనుగోలు చేసారు. కల్కి లో అశ్వత్థామ పాత్రను పోషించిన భారతీయ సినీపరిశ్రమ అనుభవజ్ఞుడు, సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ కు మొదటి టిక్కెట్‌ను నిర్మాతలు వేదికపై అందించారు. ఆ సమయంలో వెంటనే తన పర్సు తెరిచి టిక్కెట్‌ను తీసుకుంటూ గౌరవప్రదంగా నిర్మాతకు డబ్బు ఇచ్చారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. కమల్ హాసన్ కూడా ఈ ఈవెంట్ లో మొదటి టికెట్ అందుకున్నారు. చాలా కాలంగా అమితాబ్ బచ్చన్ తన స్నేహితుడు, సహనటుడు అయిన కమల్ హాసన్‌కు టికెట్ ఇవ్వాలనుకుంటున్నట్లు చెప్పారు. టికెట్‌ను తీసుకున్న కమల్ “బచ్చన్ సర్ షోలే సినిమా చూసేందుకు టిక్కెట్ పొందడానికి మూడు వారాలు పట్టింది. కాబట్టి 40 ఏళ్ల క్రితం ఈ పద్ధతి ఉండేదని అనుకుంటున్నాను. నేను అప్పుడు సాంకేతిక నిపుణుడిని.. ఇప్పుడు నటుడిని.. కానీ ఏమీ మారలేదు.. అమితాబ్ పై నాకున్న అభిమానం మారలేదు!” అని అన్నారు. మూమెంట్స్ ఆసక్తికరంగా ఈ వేదికపై అమితాబ్ బచ్చన్ .. తన నిర్మాత అశ్విని దత్ పాదాలను తాకడానికి ప్రయత్నించడం మీడియా సహా ఈవెంట్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తున్న వేలాది మంది అభిమానుల దృష్టిని నిజంగా ఆకర్షించింది. అమితాబ్ బచ్చన్ నిర్మాత అశ్వనీ దత్ కి ఇచ్చిన గౌరవం అది. బిగ్ బి వైజయంతీ మూవీస్ అధినేత అశ్విని దత్ గురించి గొప్పగా మాట్లాడడమే కాకుండా అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. అశ్విని దత్ వయసు 73 ఏళ్లు కాగా, అమితాబ్ బచ్చన్ వయసు 81 ఏళ్లు. చేసిన మైత్రి ముంబై ఈవెంట్లో నిర్మాత అశ్వని దత్ మాట్లాడుతూ..”అమితాబ్ బచ్చన్ గారు, కమల్ హాసన్ గారు, ప్రభాస్, దీపిక నలుగురూ ఇక్కడ వుండటం, అందరి సమక్షంలో ఈ ఈవెంట్ జరుపుకోవడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా గ్రేట్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను” అన్నారు. కల్కి 2898 ఎడి యూనిట్ సభ్యులంతా పాల్గొనగా ఈ వేడుక గ్రాండ్ గా జరిగింది. దీపికా పదుకొణె ఎట్టకేలకు తన బేబీ బంప్‌ను ప్రశ్నించే ట్రోలర్లకు చెక్ పెట్టింది. రణవీర్ సింగ్‌తో తన మొదటి బిడ్డను ఆశిస్తున్న డీపీ బుధవారం సాయంత్రం తన ఇన్‌స్టాగ్రామ్ లో అద్భుతమైన ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఇందులో దీపిక తన బేబీ బంప్‌ను ప్రదర్శిస్తూ కనిపించింది. అస్పష్టంగా ఉన్న ఫోటోలో దీపిక ముఖం కనిపించలేదు కానీ బ్లాక్ హగ్గింగ్ దుస్తులలో దీపిక కెమెరాలకు పోజులిచ్చింది. బేబీ బంప్ కూడా స్పష్టంగా కనిపించింది. దీపికా పదుకొణె తన ఓటు వేయడానికి బయటికి వచ్చినప్పుడు ట్రోలింగుకి గురైంది. కొన్ని వారాల తర్వాత ఇప్పుడు బేబి బంప్ తో దీపిక బహిరంగ ప్రదర్శన ఇచ్చింది. గతంలో నెటిజన్లలో ఒక వర్గం ఆమె బేబీ బంప్‌ను ఫేక్ అని కామెంట్ చేసారు. మే 20న ముంబై లోక్‌సభ ఎన్నికల ఐదవ దశ 2024లో ఓటు వేయడానికి వచ్చినప్పుడు విమర్శల్ని ఎదుర్కొంది. ఆ సమయంలో బేబీ బంప్ గురించి అసహ్యకరమైన వ్యాఖ్యలు చేసినవారికి ఇప్పుడు చెంప పెట్టు లాంటి సమాధానం ఇచ్చింది. మూమెంట్స్ కెరీర్ మ్యాటర్ కి వస్తే దీపికా పదుకొనే నటించిన మోస్ట్ అవైటెడ్ కల్కి చిత్రం ఈనెలాఖరున విడుదలవుతున్న సంగతి తెలిసిందే. ముంబైలో నేటి సాయంత్రం జరిగిన ప్రచార ఈవెంట్లో పాల్గొన్న దీపిక పదుకొనే వేదికపై కేంద్రక ఆకర్షణగా మారింది. ఈ వేదికపైనా దీపిక బేబి బంప్ బయటపడింది. అది కూడా బ్లాక్ ఫ్రాక్ లో దీపిక తన బేబి బంప్ ని ప్రదర్శించింది.

ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

థియేటర్?లో కల్కి..

ఓటీటీలో ఈ వారం సినిమాలు

నెట్?ఫ్లిక్స్?లో కపిల్? షో

ప్రతి వారం థియేటర్లలో సినిమాల సందడి కాస్త ఎక్కువగానే ఉంటుంది.. పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటించిన కల్కి సినిమా ఇదే నెలలో విడుదల కాబోతుంది. దానికోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు.. ఈ వారం థియేటర్లలోకి చెప్పుకోదగ్గ మూవీస్ అయితే రిలీజ్ కావడం లేదు.. కేవలం చిన్న సినిమాలు మాత్రమే రిలీజ్ కానున్నాయి.. ఇక ఓటీటీ లో కొన్ని హిట్ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఏ సినిమా ఎక్కడ రిలీజ్ అవుతుందో ఒకసారి చూద్దాం..

టాలీవుడ్ హాట్ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే హాట్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది.. ఆ తర్వాత వరుస ప్లాపులు పలకరించిన తగ్గేదేలే అన్నట్లు వరుస సినిమాలు చేసింది. గతంలో వచ్చిన మంగళవారం సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుంది. ఆ తర్వాత పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా రక్షణ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కూడా మంచి టాక్ ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అవుతుంది. ఈ మూవీ స్ట్రీమింగ్ హక్కులను ఆహా ఓటీటీ సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 15 రోజుల్లోనే ఈ మూవీ ఓటీటీలోకి రానున్నట్లు సమాచారం. జూన్ 21 నుంచి రక్షణ మూవీ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలుస్తుంది.. త్వరలోనే రిలీజ్ ను ఆహా తన అధికారిక సోషల్ మీడియాలో ద్వారా ప్రకటించనుంది. డైరెక్టర్, నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు పాయల్ రాజ్‌పుత్ చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఆద్యంతం కట్టిపడేసేలా క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సినిమాలో పాయల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించింది. ఇక ఈ సినిమాలో మానస్, రాజీవ్ కనకాల, వినోద్ బాల, శివన్నారాయణ తదితరులు నటించారు. హరిప్రియ క్రియేషన్స్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహతి సంగీతాన్ని అందించారు. ఈ వారం మొత్తంగా చూసుకుంటే 20 వరకు సినిమాలు-వెబ్ సిరీసులు స్ట్రీమింగ్ కాబోతున్నాయి. వీటిలో బాక్, నడికల్ తిలకం, మహారాజ్ చిత్రాలు ఆసక్తి కలిగిస్తున్నాయి.

డిస్నీ హాట్‌స్టార్..

బాక్ (తెలుగు డబ్బింగ్ మూవీ) జూన్ 21

బ్యాడ్ కాప్ (హిందీ సిరీస్) జూన్ 21

ద బేర్ సీజన్ 3 (ఇంగ్లీష్ సిరీస్) జూన్ 21

ఆహా..

సీరగన్ (తమిళ సినిమా) జూన్ 18

అమెజాన్ మినీ టీవీ..

ఇండస్ట్రీ (హిందీ సిరీస్) జూన్ 19

జియో సినిమా..

హౌస్ ఆఫ్ డ్రాగన్ సీజన్ 2 (తెలుగు డబ్బింగ్ సిరీస్) జూన్ 17

బిగ్ బాస్ ఓటీటీ (హిందీ రియాలిటీ షో) జూన్ 21



Chennai Vision
SIRAGAN

నెట్‌ఫ్లిక్స్..

ఏజెంట్స్ ఆఫ్ మిస్టరీ (కొరియన్ సిరీస్) జూన్ 18

ఔట్ స్టాండింగ్: ఏ కామెడీ రివల్యూషన్ (ఇంగ్లీష్ సినిమా) జూన్ 18

క్లెక్స్ అకాడమీ (పోలిష్ మూవీ) జూన్ 19

లవ్ ఈజ్ బ్లైండ్ బ్రెజిల్ సీజన్ 4 (పోర్చుగీస్ సిరీస్) జూన్ 19

మహారాజ్ (హిందీ చిత్రం) జూన్ 19

అమెరికన్ స్వీట్ హార్ట్స్ (ఇంగ్లీష్ సిరీస్) జూన్ 20

కోటా ఫ్యాక్టరీ సీజన్ 3 (హిందీ సిరీస్) జూన్ 20

గ్యాంగ్స్ ఆఫ్ గలీషియా (స్పానిష్ సిరీస్) జూన్ 21

నడికర్ తిలకం (తెలుగు డబ్బింగ్ సినిమా) జూన్ 21

ద విక్టిమ్స్ గేమ్ సీజన్ 2 (మాండరిన్ సిరీస్) జూన్ 21

ట్రిగ్గర్ వార్నింగ్ (ఇంగ్లీష్ మూవీ) జూన్ 21

రైజింగ్ ఇంపాక్ట్ (జపనీస్ సిరీస్) జూన్ 22

మరింత జోష్ తో సీజన్ 2 మొదలెట్టబోతున్న కపిల్ షో..

నెట్‌ఫ్లిక్స్ ఇండియా తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ లో " ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో " సీజన్ 1 నుండి ముఖ్యాంశాల వీడియోను షేర్ చేసింది. కపిల్ తన తారాగణం సభ్యుల నుండి నాటకీయ ప్రతిచర్యలకు ముందు సీజన్ 1 ముగింపుతో ప్రదర్శన వంంగింప్రనం ప్రకటించినట్లు ఇందులో కనపడుతుంది. ఆ తర్వాత సీజన్ 2 కోసం ప్రదర్శన తిరిగి వస్తుందని చెబుతారు. ఇందుకు సంబంధించి "మీరు అనుకున్నదానికంటే త్వరగా వస్తుంది." అంటూ క్యాప్షన్ ఇలా రానంకొచ్చారం.

"ఎంటర్‌టైన్‌మెంట్ కి బారిష్ హెూగీ దో-బారా, క్యుంకీ ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో కా సీజన్ 2 ఆయేగా బాస్ కుచ్ హాయ్ మహినో మే! ఔర్ నయే సీజన్ కా వెయిట్ కర్తే హ్యాయే సీజన్ 1 బింగే కర్లో! (ఇది మళ్లీ వినోదాన్ని నింపుతుంది ఎందుకంటే ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో యొక్క సీజన్ 2 కేవలం కొన్ని నెలల్లో తిరిగి వస్తుంది! మీరు కొత్త సీజన్ కోసం వేచి ఉండగానే అతిగా సీజన్ 1!)." అంటూ తెలిపింది నెట్‌ఫ్లిక్స్ ఇండియా.

ఇందుకు సంబంధించి కపిల్ మాట్లాడుతూ, "ఇది ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో అద్భుతమైన మొదటి సీజన్ కు ప్రపంచం నలుమూలల నుండి వెల్లువెత్తుతున్న ప్రేమకు మేము కృతజ్ఞులం. గ్రేట్ ఇండియన్ కపిల్ షో కోసం నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి పని చేయడం సంతృప్తికరమైన అనుభవం. మా ప్రేక్షకులను తదుపరి సీజన్ కోసం ఎక్కువ కాలం వేచి ఉండనివ్వమని మేము హామీ ఇస్తున్నాము. ఈ వారాంతంలో కార్తీక్ ఆర్యన్ తో ముగింపు ఎపిసోడ్‌ను ఆస్వాదించండి. అలాగే మేము సీజన్ 2 కోసం తయారవుతున్నాము అందుకు వేచి ఉండండి అంటూ తెలిపాడు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 21 జూన్ 2024

భక్త కన్నప్ప.. పాత సినిమా.. కొత్తగా

తెలుగు పాత సినిమా
telugu old cinema
మాయాబజార్
మిస్సమ్మ
మల్లీశ్వరి
నర్తనశాల
ఢమరుకం
లెజెండ్
టెంపర్

భక్త కన్నప్ప గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు కన్నప్ప తమ వాడేనని భావిస్తూ ఉంటారు. శ్రీకాళహస్తిలో జరిగినట్టుగా చెప్పుకునే కన్నప్ప చరిత్ర మీద భక్తకన్నప్ప పేరుతో కృష్ణంరాజు ఒకప్పుడు సినిమా చేశారు. తర్వాత ప్రభాస్ హీరోగా ఇలాంటి ఒక సినిమా చేయాలనుకున్నారు కానీ కుదరలేదు. ఇక ఇప్పుడు మంచు విష్ణు కన్నప్ప అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమా కోసం న్యూజిలాండ్ వెళ్లి మరీ షూటింగ్ జరుపుకుని వచ్చారు. తెలుగు నటులే కాదు, కన్నడ, మలయాళ, హిందీ భాషలకు చెందిన స్టార్ యాక్టర్లతో పాటు ప్రభాస్ కూడా ఈ సినిమాలో భాగమయ్యాడు. సినిమా రిలీజ్ కి సిద్ధం చేసే క్రమంలో తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ మాత్రం అదిరిపోయేలా ఉందని చెప్పాలి.



కానీ అసలు కన్నప్ప కథకు టీజర్ కి ఎక్కడ సింకు కుదరడం లేదు అనే కామెంట్స్ అయితే సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఒకసారి కన్నప్ప వృత్తాంతం తెలుసుకుందాం,

కన్నప్ప వృత్తాంతం:
ద్వాపరయుగంలో అర్జునుడే కలియుగంలో తిన్నడి(కన్నప్ప)గా అవతరించాడని అంటారు. అర్జునునుడు ఆ జన్మలో శివసాయుజ్యం పొందలేక పోవడంతో మరో జన్మ ఎత్తాడని చెబుతారు. బోయ కులానికి చెందిన తండ్రై, నాథనాథ దంపతులకి తిన్నడు జన్మించాడు. తండ్రితో పాటు రోజూ వేటకు వెళ్ళేవాడు. పెద్దయ్యాక ఒకరోజు వేటాడి అలసిపోయి అడవిలోనే ఓ చెట్టుకింద నిద్రపోయాడు. అలా పడుకున్న తిన్నడికి మహాశివుడు కనిపించి కొద్ది దూరంలో ఉన్న గుడికి వెళ్ళమని చెప్పినట్లు కల రాగా తిన్నడు నిద్ర నుండి లెచేప్పటికి ఒక దుప్పి కనిపించింది. తిన్నడు దాన్ని వేటాడుతూ వెళ్ళి మొగలేరు అనే ప్రాంతానికి వెళ్లగా అక్కడ సరిగ్గా తనకు కలలో కనిపించిన శివలింగం దర్శనమివ్వగా నామీద ప్రేమ ఉంటే మా ఇంటికి రా అని పిలిచాడు. శివుడు రాకపోవడంతో తిన్నడు ఇల్లూవాకిలీ మరచి అక్కడే ఉండిపోయి శివుని సేవలోనే గడపసాగాడు. అటవీ ప్రాంతం కావడం, వసతులు లేక నోటితో నీళ్ళు తెచ్చి శివలింగానికి అభిషేకం చేసి చేతుల్లో పట్టినన్ని బిల్వపత్రాలు తెచ్చి లింగాన్ని అలంకరిస్తూ వేటాడి తెచ్చిన మాంసాన్ని నైవేద్యంగా సమర్పిస్తూ ఉండేవాడు. ఈ విషయం తెలిసి అదే ఊరిలో ఉన్న శివగోచార అనే భక్తుడికి ఈ తీరు నచ్చక తలను శివలింగానికి కొట్టుకుని చనిపోబోయాడు. మహాశివుడు ఇక్కడే దాక్కుని, ఏం జరగబోతోందో చూడమని అంటే పక్కనే దాక్కుంటాడు. ఎప్పటిలానే శివుడికి పెట్టిన నైవేద్యాన్ని ఆరగించలేదు. ఎందుకిలా జరిగింది అని చూస్తే, శివుడి కంటిలోంచి కన్నీరు కారుతోంది, పరిగెత్తుకుంటూ వెళ్ళి ఔషధ మొక్కల ఆకులు తెచ్చి, రాతిమీద నూరి కంటికి కట్టు కట్టాడు. అప్పుడు రెండో కంటి నుండి రక్తం కారుతోంది. ఇక ఇలా కాదని బాణంతో తన కన్ను తొలగించి మహాశివునికి అమర్చగా మొదటి కంటిలోంచి రక్తం కారడం మొదలైంది. అప్పుడు తిన్నడు శివుడికి రక్తం కారుతున్న కంటిని గుర్తించేందుకు తన కాలిని, ఆ కన్ను దగ్గర పెట్టి, రెండో కంటిని పెకిలించి తీసి శివునికి అమర్చబోయాడు. ఇది దాక్కుని చూస్తున్న శివగోచారి షాక్ అవుతాడు. తిన్నడి అపరిమిత భక్తిప్రపత్తులకు మెచ్చి శివుడు ప్రత్యక్షమయి రెండో కన్ను పెకిలించకుండా వారించి, కన్ను అప్పగించిన నువ్వు ఇకపై కన్నప్పగా ప్రసిద్ధమౌతావు, సిసలైన భక్తుడిగా చిరస్థాయిగా నిలిచిపోతావు..” అంటూ శివసాయుజ్యం ప్రసాదించాడని అంటారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

నా పెండ్లికి రండి...

'రారండోయ్ వేడుక చూద్దాం'.. టాలీవుడ్ ప్రముఖులను పెళ్లికి ఆహ్వానించిన వరలక్ష్మి.. ఫొటోస్ ప్రముఖ దక్షిణాది నటి వరలక్ష్మీ శరత్ కుమార్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కనుంది. నికోలాయ్ సచ్ దేవ్ తో కలిసి ఆమె వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనుంది. జులై 2న థాయ్ ల్యాండ్ వేదికగా వరలక్ష్మి- సచ్ దేవ్ ల వివాహం జరుగుతుందని సమాచారం.

ప్రముఖ దక్షిణాది నటి వరలక్ష్మీ శరత్ కుమార్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కనుంది. నికోలాయ్ సచ్ దేవ్ తో కలిసి ఆమె వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనుంది. జులై 2న థాయ్ ల్యాండ్ వేదికగా వరలక్ష్మి- సచ్ దేవ్ ల వివాహం జరుగుతుందని సమాచారం.

ప్రముఖ దక్షిణాది నటి వరలక్ష్మీ శరత్ కుమార్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కనుంది. నికోలాయ్ సచ్ దేవ్ తో కలిసి ఆమె వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనుంది. జులై 2న థాయ్ ల్యాండ్ వేదికగా వరలక్ష్మి- సచ్ దేవ్ ల వివాహం జరుగుతుందని సమాచారం.

ముహూర్తం దగ్గర పడడంతో పెళ్లి పనుల్లో బిజీగా మునిగిపోయారు వరలక్ష్మి కుటుంబ సభ్యులు. తమ వివాహ వేడుకకు రావాలంటూ సినీ, రాజకీయ ప్రముఖులందరినీ ఆహ్వానిస్తోందీ అందాల తార.

ఇప్పటికే పలువురు కోలీవుడ్ ప్రముఖులను కలిసి తమ వివాహ ఆహ్వాన పత్రికలు అందజేసింది. వీటికి సంబంధించిన ఫొటోలను కూడా సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది.

తాజాగా పలువురు టాలీవుడ్ ప్రముఖులను కలిసింది కాబోయే పెళ్లి కూతురు. తమ వివాహానికి రావాలని ఆహ్వానించింది.

వరలక్ష్మి కలిసిన వారిలో సమంత, నయనతార, రవితేజ, అడవిశేష్, థమన్, ప్రశాంత్ వర్మ, గోపిచంద్ మలినేని, హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి తదితరులు ఉన్నారు.

ప్రస్తుతం వీరు దిగిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. వరలక్ష్మికి ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

నటి వరలక్ష్మి శరత్‌కుమార్ తన తండ్రి శరత్‌కుమార్, ఆమె కాబోయే భర్త నికోలాయ్ సచ్‌దేవ్, అతని టీనేజ్ కుమార్తె కాషా నియా సచ్‌దేవ్‌తో కలిసి దుబాయ్‌కి వెళ్లారు. వరూ తమ వివాహ షాపింగ్ ట్రిప్ నుండి కొన్ని ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. వరలక్ష్మి శరత్‌కుమార్, నికోలాయ్ సచ్‌దేవ్ వివాహం జూలైలో అంగరంగ వైభవంగా జరగనున్నట్లు సమాచారం. తన పెళ్లికి ముందు తన కుటుంబంతో కలిసి వరూ షాపింగ్‌కు వెళ్లింది. వీడియోలలో ఒక దానిలో శరత్‌కుమార్ తన అల్లుడు, అతడి కుమార్తెతో చక్కని బంధాన్ని కలిగి ఉండడం కనిపిస్తోంది. మరొక వీడియోలో వరలక్ష్మి, శరత్‌కుమార్, నికోలాయ్..కాషా దుబాయ్‌లోని ఒక మాల్‌లో విహరిస్తూ కనిపించారు. వరలక్ష్మి శరత్‌కుమార్ తమిళ, తెలుగు చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖులను వ్యక్తిగతంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల రజనీకాంత్, కమల్ హాసన్ ఇళ్లకు వెళ్లి వారిని ఆహ్వానించారు. వరలక్ష్మి మరియు నికోలాయ్ ఈ సంవత్సరం మార్చిలో నిశ్చితార్థం చేసుకున్నారు. వీరి వివాహం కోలీవుడ్, టాలీవుడ్, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలందరి సమక్షంలో గ్రాండ్ ఈవెంట్‌గా జరగనుంది. ఇది నికోలాయ్ కి రెండవ వివాహం. కాషా అతడి మొదటి భార్య కుమార్తె. ప్రస్తుతం స్టడీస్ కొనసాగిస్తున్న ఈ టీనేజీ బ్యూటీ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.సేతుపతి కొట్టి చూపించాడు వరూ కాబోయే భర్త వివరాలు: శరత్ కుమార్ కి కాబోయే అల్లుడి వివరాల్లోకి వెళితే...అతడి పేరు నికోలయ్ సచ్‌దేవ్. ముంబైకు చెందిన ప్రముఖ బిజినెస్‌మేన్. తను ఒక ఆర్ట్ గ్యాలరీని కూడా నడుపుతున్నాడు. నికోలయ్ సచ్‌దేవ్ ఆన్‌లైన్ వేదికగానూ వివిధ రకాల పెయింటింగ్‌లు, కళాకృతులను విక్రయిస్తుంటారు. అతడు ప్రముఖ దక్షిణ భారత నటి వరలక్ష్మి శరత్‌కుమార్‌తో నిశ్చితార్థం చేసుకున్న తర్వాత వార్తల్లో నిలిచారు. నటి వరలక్ష్మికి అతనికి గత పద్నాలుగేళ్లుగా పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. కొంతకాలంగా రిలేషన్ షిప్ లో ఉన్న వీరిద్దరూ పెద్దల అంగీకారంతో పెళ్లికి సిద్ధమయ్యారు. నికోలాయ్ సచ్‌దేవ్ కి బాలీవుడ్ లో మంచి పరిచయాలున్నాయి. అతడికి జాన్ అబ్రహం, సుస్మితా సేన్ సహా ఇంకా చాలా మంది స్నేహితులు ఉన్నారు. నికోలాయ్ పచ్చబొట్టు ప్రేమికుడు. అతడి శరీరం నిండా టాట్టూలు దర్శనమిస్తున్నాయి. అతడు బాడీబిల్డర్ కూడా.

మూవీ వసూల్? వేల కోట్లు రాబట్టిన సినిమాలు

కొన్నాళ్ల క్రితం వరకు ఒక సినిమా 100 కోట్లు కలెక్ట్ చేస్తే భారీ హిట్ అనుకునే వాళ్ళం. అయితే ఇప్పుడు 1000 కోట్ల వసూళ్లే విజయానికి కొలమానం. భారతదేశంలో చాలా సినిమాలు 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు సృష్టించాయి. దంగల్, బాహుబలి 2, పఠాన్, జవాన్ లాంటి సినిమాలు ఆ మేరకు రికార్డులు బద్దలు కొట్టాయి. 2000 కోట్లు దాటిన భారతీయ సినిమా దంగల్ మాత్రమే, అయితే ఒక సినిమా 3000 కోట్లు దాటిందంటే నమ్ముతారా? అవును, అది నిజమే. కె.ఆసిఫ్ మొఘల్-ఎ-ఆజం అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా రికార్డును కలిగి ఉంది. ఇది 1960లో థియేటర్లలోకి వచ్చినప్పుడు, కేవలం 10 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసింది, అప్పటి వరకు ఏ భారతీయ సినిమాలోనూ ఇది అత్యధికం. 60లలో 10 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా నేటి విలువలో రూ. 3650 కోట్లు అని ట్రేడ్ వర్గాల వారు చెబుతున్నారు.



ఏ భారతీయ సినిమా ఇంత వరకు ఆ రేంజ్ లో వసూలు చేయలేదు. 1960లో అత్యంత ఖరీదైన టిక్కెట్లు రూ.1.50 కాగా, నేడు సగటు టిక్కెట్ ధర రూ.200కి పైగా ఉంది. దిలీప్ కుమార్, మధుబాల, పృథ్వీరాజ్ కపూర్, దుర్గా కొట్టె మరియు అజిత్ నటించిన మొఘల్-ఎ-ఆజం అనేది మొఘల్ యువరాజు సలీం తన తండ్రి చక్రవర్తి అక్బర్, వేశ్య అనార్కలిపై తిరుగుబాటు చేసిన కథ ఆధారంగా తెరకెక్కిన చారిత్రక కథ. ఒక్క మొఘల్-ఎ-ఆజం టిక్కెట్లు భారతదేశంలో 10 కోట్ల టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఇది 4.4 కోట్లు), జవాన్ (3.9 కోట్లు) వంటి ఇటీవలి బ్లాక్‌బస్టర్‌ల కంటే ఎక్కువ.



షోలే మరియు బాహుబలి 2 సినిమాలకు మాత్రమే మాత్రమే భారతదేశంలో మొఘల్-ఎ-ఆజం కంటే ఎక్కువ టిక్కెట్లు అమ్ముడయ్యాయి. నేటి రూపాయి పరంగా చూస్తే 3000 కోట్ల రూపాయల మార్కును దాటిన సినిమాగా మొఘల్-ఎ-ఆజం మాత్రమే నిలుస్తుందని ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు.

బిగ్‌బాస్‌లోకి కుమారి ఆంటీ

'ఎక్స్‌ట్రా' ఎంటర్‌టైన్మెంట్‌తో ఆడియెన్స్‌కు పండగే

కుమారి ఆంటీ అలియాస్ దాసరి సాయి కుమారి.. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఏ మాత్రం పరిచయం అక్కర్లేని పేరు. హైదరాబాద్‌లోని రోడ్ సైడ్ మీల్స్ బిజినెస్ చేస్తోన్న ఈమె పేరు సోషల్ మీడియాలో తెగ మార్మోగిపోయింది. ఎంతలా అంటే నెట్టింట కుమారీ ఆంటీ వీడియోలను చూసి ఆమె వంట రుచి చూసేందుకు వందలాది మంది క్యూ కట్టారు.

కుమారి ఆంటీ అలియాస్ దాసరి సాయి కుమారి.. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఏ మాత్రం పరిచయం అక్కర్లేని పేరు. హైదరాబాద్‌లోని రోడ్ సైడ్ మీల్స్ బిజినెస్ చేస్తోన్న ఈమె పేరు సోషల్ మీడియాలో తెగ మార్మోగిపోయింది. ఎంతలా అంటే నెట్టింట కుమారీ ఆంటీ వీడియోలను చూసి ఆమె వంట రుచి చూసేందుకు వందలాది మంది క్యూ కట్టారు. అయితే జనాల రద్దీ పెరగడం, వాహనాల రాకపోకలను ఇబ్బంది కలగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కుమారీ ఆంటీ బిజినెస్ ను క్లోజ్ చేయించారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకుని ఆమె ఫుడ్ బిజినెస్ హోటల్ ను ఓపెన్ చేయించారు. దీంతో కుమారీ ఆంటీ పేరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్మోగిపోయింది. ఇదే అదనుగా కొన్ని యూట్యూబ్ ఛానెల్స్, టీవీ ఛానెల్స్ ఆమె ఇంటర్వ్యూలు తీసుకున్నాయి. ఇప్పటికే పలు టీవీ షోల్లో ఎంట్రీ కూడా ఇచ్చింది కుమారీ ఆంటీ. అదే సమయంలో ఆమెపై ట్రోల్స్ కూడా నడిచాయి. రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్ చేసుకునే కుమారీ ఆంటీనీ మీ క్రేజ్ తో బిగ్ బాస్ పంపించేలా ఉన్నారంటూ నెట్టింట పోస్టులు కూడా దర్శన మిచ్చాయి. అయితే ఇప్పుడీ మాటలే నిజమయ్యేట్లు ఉన్నాయి.

ఇప్పటికే ఏడు సీజన్లు సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకుంది బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షో. త్వరలోనే ఎనిమిదో సీజన్ కూడా ప్రారంభంకానుంది. ఇందుకోసం ఇప్పటికే కంటెస్టెంట్ల వేట కూడా మొదలైంది. యాంకర్స్, సీరియల్ యాక్టర్స్, సోషల్ మీడియా స్టార్స్ ఇలా నెట్టింట ఫేమస్ అయిన వారిని హౌజ్ లోకి తీసుకురావాలని బిగ్ బాస్ టీమ్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరితో చర్చలు కూడా జరిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కుమారి ఆంటీని కూడా బిగ్ బాస్ కి రావాలని ఆహ్వానం పంపినట్టు తెలుస్తోంది.

అయితే దీనిపై ఆమె ఇంకా తుది నిర్ణయం చెప్పలేదని సామాజిక మాధ్యమాల్లో టాక్ నడుస్తోంది. సోషల్ మీడియాలో ఫుల్ ఫామ్ లో ఉన్న కుమారీ ఆంటీని ఎలాగైనా హౌజ్ లోకి రప్పించేందుకు బిగ్ బాస్ టీమ్ ప్రయత్నాలు చేస్తుందట. ఇందుకోసం ఆమెకు ఎంత రెమ్యునరేషన్ ఇవ్వడానికైనా సిద్ధంగా ఉందంటూ సమాచారం. మరి కుమారి ఆంటీ బిగ్ బాస్ హౌజ్ లోకి వస్తుందో రాదో తెలియాలంటే సీజన్ 8 ప్రారంభమయ్యే వరకు ఎదురు చూడాల్సిందే.

త్రివిక్రమ్ కొడుకు.. హీరోగా

టాలీవుడ్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్.. ఇటీవల తిరుమల వెళ్ళిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిచాక.. ఫ్యామిలీతో త్రివిక్రమ్ అక్కడికి వెళ్లడంతో మొక్కులు తీర్చుకోవడానికి అయ్యి ఉంటుందని అంతా అనుకున్నారు. అయితే సాధారణంగా త్రివిక్రమ్ లో-ప్రొఫైల్ మెయింటైన్ చేస్తారు. ఫ్యామిలీతో పెద్దగా బయట కనిపించరు. కానీ తిరుమలలో ఈసారి మాత్రం ఇద్దరు కొడుకులు, భార్యతో కెమెరాలకు పొజులిచ్చారు.దీంతో ఆ పిక్స్.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. త్రివిక్రమ్ సతీమణి సాయి సౌజన్య ఇప్పటికే సినిమాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే పిక్స్ లో త్రివిక్రమ్ పెద్ద కొడుకు రిషి.. అందరి దృష్టిని ఆకర్షించారు. ఫోటోల్లో రిషి చాలా హాండ్సమ్ గా కనిపించారు. ఇంకేముంది.. అతడు హీరోగా టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. అదుర్స్ కానీ ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. రిషి తన తండ్రి బాటలోనే వెళ్ళబోతున్నారని టాక్ వినిపిస్తోంది. హీరోగా కాకుండా.. అసిస్టెంట్ డైరెక్టర్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం స్టార్ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కుతున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీకి రిషి అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట హీరోగా చేయమని సితార నాగవంశీ అలాగే మరికొందరు నిర్మాతలు త్రివిక్రమ్ సన్నిహితులు చెప్పినప్పటికీ రిషి మాత్రం తనకు తండ్రి తరహాలోనే డైరెక్షన్ ఇష్టమని క్లారిటీ ఇచ్చేశారట. ఇక కొడుకు టాలెంట్ ను గుర్తించిన త్రివిక్రమ్ తన దగ్గర కాకుండా నేటితరం యువ దర్శకుల వద్ద సహాయక దర్శకుడిగా ఉండేలా చేయడం విశేషం. మరి రిషి తండ్రిగా తగ్గ తనయుడిగా ఎప్పుడు ఎంట్రీ ఇస్తారో చూడాలి. సేతుపతి కొట్టి చూపించాడు మరోవైపు, త్రివిక్రమ్ చివరగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం మూవీ చేశారు. సంక్రాంతి కానుకగా వచ్చిన ఆ సినిమా.. అనుకున్నంత స్థాయిలో మెప్పించలేక పోయింది. త్రివిక్రమ్ మార్క్ కూడా కనిపించలేదని రివ్యూస్ వచ్చాయి. ఆ సినిమా తర్వాత మరో ప్రాజెక్ట్ ను ఇప్పటి వరకు అనౌన్స్ చేయలేదు. కానీ అల్లు అర్జున్ తో మూవీ చేసేందుకు రెడీ అవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం త్రివిక్రమ్ స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. పుష్ప -2 అయ్యాక బన్నీ, త్రివిక్రమ్ మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అట్లీతో అల్లు అర్జున్ చేయాల్సిన ప్రాజెక్ట్ ఆగిపోయిందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీంతో త్రివిక్రమ్ తో బన్నీ నెక్స్ట్ వర్క్ చేయనున్నారని వినికిడి. మరి త్రివిక్రమ్, రిషి కలిసి ఏమైనా సినిమా చేస్తారేమో చూడాలి.

అగ్ర దర్శకులే టాలీవుడ్‌కి శాపంగా...?

'పాన్ ఇండియా' ట్రెండ్ మొదలైన తర్వాత 'తెలుగు సినిమా' మార్కెట్ పూర్తిగా మారిపోయింది. ఒక విధంగా చెప్పాలంటే టాలీవుడ్ స్థితి గతులే పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ అంతా మన సినిమావైపే చూస్తోందంటే, పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా బాగానే వుంది కానీ, 'పాన్ ఇండియా' కారణంగా మన స్టార్ హీరోల నుంచి ఎక్కువ సినిమాలు రావడం లేదు. క్రేజీ ప్రాజెక్ట్స్ సెట్ చేసుకునే క్రమంలో, సినిమా సినిమాకీ చాలా టైం తీసుకుంటున్నారు. ఒకప్పుడు ఏడాదికో మూవీ చేసే హీరోలు సైతం, రెండు మూడేళ్లు బిగ్ స్క్రీన్ మీద కనిపించడం లేదు. ఇదే ఇప్పుడు సినీ అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. అందరు దర్శకులు ప్రతీ చిత్రాన్ని భారీ స్కేల్ లో రూపొందించాలానే లక్ష్యంతో ఎక్కువ టైమ్ తీసుకోవడమే దీనికి కారణమని కామెంట్లు చేస్తున్నారు.

టాలీవుడ్ కు పాన్ ఇండియాకి బాటలు వేసిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి అనడంలో ఎలాంటి సందేహం లేదు. 'బాహుబలి' ఫ్రాంచైజీతో తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లారు. టాలీవుడ్ మార్కెట్ ను నెక్స్ట్ లెవల్ కు విస్తరించేలా చేశారు. ఈ నేపథ్యంలో మిగతా దర్శకులంతా అదే దారిలో పయనించడం మొదలుపెట్టారు. ఒక సినిమా చేయటానికి మినిమం రెండేళ్లు తీసుకునే సుకుమార్.. ఇప్పుడు మూడేళ్ళు టైం కేటాయిస్తున్నారు. 'పుష్ప: ది రైజ్' తర్వాత రెండున్నరేళ్ల సమయంతీసుకొని కూడా ఇంకా 'పుష్ప 2' వర్క్ కంప్లీట్ చేయలేకపోయారు. ఆగస్టులో రిలీజ్ చేస్తామన్న చిత్రాన్ని డిసెంబర్ కు వాయిదా వేశారు. దీంతో హీరో అల్లు అర్జున్ మరో ప్రాజెక్ట్ మీదకు వెళ్తారో తెలియడం లేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో అప్పట్లో అనౌన్స్ చేసిన సినిమా ఊసే లేదు. సేతుపతి కొట్టి చూపించాడు జూనియర్ ఎన్టీఆర్ విషయానికొస్తే, గత ఐదేళ్లలో ఆయన్నుంచి ఒక్కటంటే ఒక్క చిత్రం మాత్రమే వచ్చింది. 2018లో తీసిన 'అరవింద సమేత వీరరాఘవ' తర్వాత సోలో సినిమా అనేదే లేదు. అప్పటి నుండీ రాజమౌళి దర్శకత్వంలో నటించిన ఆర్ఆర్ఆర్ మూవీకే అంకితమయ్యారు. 2022లో వచ్చిన ఈ సినిమాతో గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ దక్కడంతో, ఇప్పుడు కొరటాల శివతో చేస్తున్న 'దేవర' విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారు. ఇక రెండో భాగం సంగతి ఏంటనేది ఇప్పుడప్పుడే చెప్పలేం. ఎందుకంటే తారక్ మధ్యలో హిందీలో 'వార్ 2' పాటుగా, ప్రశాంత్ నీల్ తో ఓ మూవీ చెయ్యాల్సి వుంది. ఇవి ఎప్పుడు పూర్తవుతాయో, కొరటాల 'దేవర 2' ఎప్పుడు షురూ చేస్తారో ఎవరికీ తెలియదు. ట్రిపుల్ ఆర్ తో గ్లోబల్ స్టార్ గా మారిన మరో హీరో రామ్ చరణ్ కూడా స్లోగానే ముందుకు సాగుతున్నారు. ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తున్నారు కానీ, అనుకున్న సమయానికి షూటింగ్ పూర్తి చేసి సినిమాని థియేటర్లలో రిలీజ్ చెయ్యలేకపోతున్నారు. శంకర్ దర్శకత్వంలో అప్పుడెప్పుడో మొదలుపెట్టిన 'గేమ్ ఛేంజర్' మూవీ ఇంకా సెట్స్ మీదనే వుంది. లాంఛనంగా ప్రారంభించిన ఆర్‌సి16 రెగ్యులర్ షూట్ కు వెళ్ళలేదు. దీంతో ఉప్పెన వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కూడా డైరెక్టర్ బుచ్చిబాబు నుంచి ఇంకో మూవీ రావడానికి చాలా టైం పట్టే పరిస్థితి ఏర్పడింది. సుకుమార్ తో ప్రకటించిన ఆర్‌సి17 సంగతి సరే సరి. 'పుష్ప: ది రూల్' రిలీజైన రెండు మూడేళ్ళ తర్వాత వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇప్పటి వరకూ పెద్దగా గ్యాప్ తీసుకోకుండా సినిమాలు చేసుకుంటూ వస్తోన్న సూపర్ స్టార్ మహేష్ బాబు.. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 చిత్రం కోసం సన్నద్ధం అవుతున్నారు. ఇది ఎప్పుడు సెట్స్ మీదకు వెళ్తుందో, ఎప్పుడు పూర్తవుతుందో ఎవ్వరూ చెప్పలేరు. ఎందుకంటే అది రాజమౌళి సినిమా. ఇక ప్రభాస్ తో 'కల్కి 2898 ఎడి' సినిమా చెయ్యడానికి మూడేళ్లకు పైగానే టైం తీసుకున్నాడు డైరెక్టర్ నాగ్ అశ్విన్. దీనికి సీక్వెల్ ఉంటే ఇంకెంత సమయం తీసుకుంటారో చెప్పలేం. సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్'.. ప్రశాంత్ నీల్ 'సలార్ 2' చిత్రాల పరిస్థితి కూడా అంతే. ఇలా మన అగ్ర దర్శకులందరూ ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకునే పెద్ద పెద్ద సినిమాలు

మాత్రమే చేయడం వల్ల, అభిమానులు తమ హీరోలను చూసుకోవడానికి ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. అందుకే దీనికి కారణం పాన్ ఇండియా సినిమాలు, భారీ సీక్వెల్ చిత్రాల ట్రెండ్ అని వారు వాదిస్తున్నారు. ఓవైపు తెలుగు సినిమాల మార్కెట్ పెరిగినందుకు సంతోషంగానే ఉన్నా, తమ అభిమాన హీరోలను ఎక్కువ చిత్రాల్లో చూసుకోలేకపోతున్నామని నిరాశ చెందుతున్నారు. నిజానికి ఈ విషయంలో అభిమానులు తమ హీరోలనో లేదా దర్శకులనో నిందించడం సరికాదు. ఎందుకంటే వాళ్ళు ఎక్కువ టైం తీసుకున్నా, మన 'సినిమా' సత్తా ఏంటో చాటిచెప్పారు. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ తో భాషా ప్రాంతీయత అడ్డంకులు చెరిపేసారు. బాలీవుడ్ ఫిలిం మేకర్స్ దగ్గర నుంచి, హాలీవుడ్ ప్రముఖుల వరకూ.. అంతా మన తెలుగు చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడుకునేలా చేశారు. రాజమౌళి ఆర్ఆర్ఆర్ చిత్రంతో వందేళ్ల భారతీయ సినిమా ఆస్కార్ కలను సాకారం చేసి పెట్టారు. ఎన్టీఆర్, రామ్ చరణ్ లు తమ నాటు నాటు స్టెప్పులతో గ్లోబల్ ఆడియెన్స్ దృష్టిని ఆకర్షించారు. సుకుమార్ తీసిన 'పుష్ప' చిత్రంతో బెస్ట్ యాక్టర్ గా నేషనల్ ఫిలిం అవార్డ్ అందుకుని బన్నీ చరిత్ర సృష్టించారు. కల్కితో ప్రభాస్ - నాగ్ అశ్విన్ కలిసి వరల్డ్ బాక్సాఫీసు దగ్గర సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతున్నారు. రేపు మహేష్ మూవీతో ఇంటర్నేషనల్ మార్కెట్ ను ఓపెన్ చెయ్యాలని ప్లాన్ చేస్తున్నారు రాజమౌళి. దీనంతటికీ మనం గర్వించేలా తప్ప, నిందించడంలో అర్థం లేదు.

అవకాశాలే కష్టం

ఎంత పెద్ద భారీ బడ్జెట్ సినిమా అయినా సరే.. తెర మీద ఎంత పెద్ద సూపర్ హీరోఉన్నా సరే తెర అందంగా కనిపించాలి అంటే అందమైన కథానాయిక ఉండాల్సిందే. అలాంటి కథానాయికలు ఎక్కడ ఉన్నా వారికి తగిన ఛాన్సులు వస్తాయి. కొందరు నటన ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తే కొందరు గ్లామర్‌ని నమ్ముకుని అవకాశాలు అందుకుంటారు. ఎలా చేసినా ప్రేక్షకుల మనసు గెలవడమే హీరోయిన్స్ ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలో కొత్తగా వచ్చిన భామలు మనసులు గెలిచేస్తే వాళ్లను దేవతల్లా కొలుస్తుంటారు. లోకేష్ కనగరాజ్ సడన్ సర్ ప్రైజ్ ఈమధ్య కాలంలో అంతగా క్రేజ్ తెచ్చుకున్న వారిలో కన్నడ భామ రుక్మిణి వసంత్ ఉందని చెప్పొచ్చు. కన్నడలో అంతకుముందు 3 సినిమాలు, హిందీలో ఒక సినిమా చేసిన రుక్మిణి రక్షిత్ శెట్టి తో నటించిన సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయ్యింది. ఆ సినిమాలో ప్రియ పాత్రలో ఆమె నటించ లేదు జీవించింది అంటే నమ్మాల్సిందే. ఆ సినిమా కేవలం కన్నడలోనే కాదు సౌత్ అన్ని భాషల్లో రిలీజ్ అవ్వడంతో అమ్మడికి సౌత్ ఆడియన్స్ అంతా కూడా ఫిదా అయ్యారు. ఈమధ్య కాలంలో హీరోయిన్ గురించి ప్రత్యేకంగా వెతికిన సందర్భాలు చాలా తక్కువ. కానీ సప్త సాగరాలు రెండు భాగాలు రిలీజ్ అయ్యాక రుక్మిణి వసంత్ గురించి బాగా వెతకడం మొదలు పెట్టారు. ఆడియన్స్ సప్త సాగరాలు సక్సెస్‌తో ఆమె తెలుగు, తమిళ భాషల్లో వరుస ఆఫర్లు అందుకుంటుందని ఊహించారు. అయితే కోలీవుడ్‌లో ఇప్పటికే రెండు సినిమాలు సైన్ చేసిన రుక్మిణికి తెలుగు నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. టాలీవుడ్ నుంచి నిజంగానే ఆఫర్ రాలేదా లేదా వచ్చినా కూడా అమ్మడు చేయలేదా అన్నది తెలియదు కానీ ప్రస్తుతం కన్నడలో భగీరా, భైరథి రణగల్ సినిమాల్లో నటిస్తున్న రుక్మిణి తమిళంలో ఏస్ ఇంకా శివ కార్తికేయ 23వ సినిమాలో నటిస్తుంది. శివ కార్తికేయన్‌తో జత కడుతుంది అంటే అమ్మడికి మంచి ఎంట్రీనే దొరికిందని చెప్పొచ్చు. ఐతే తెలుగు ప్రేక్షకులు కూడా రుక్మిణి తెలుగు ఎంట్రీ ఇస్తే చూడాలని ఆరాటపడుతున్నారు. కన్నడ నుంచి వచ్చి తెలుగులో స్టార్ డం తెచ్చుకున్న హీరోయిన్స్ లిస్ట్‌లో రుక్మిణి వసంత్ కూడా చేరుతుందా లేదా అన్నది అమ్మడు ఇక్కడ స్ట్రైట్ సినిమా చేస్తేనే కానీ తెలుస్తుంది.

ఆసుపత్రిలో పవిత్ర..విచారణతో ఇబ్బంది

రేణుకాస్వామి హత్య కేసులో విచారణ ఎదుర్కోంటున్న కన్నడ నటి పవిత్ర గౌడ్ తీవ్ర అస్వాస్థకు గురైంది. దీంతో పోలీసులు ఆమెని బెంగుళూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. డాక్టర్లు ఎలాంటి ప్రాణాపాయంలేదని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గత పది రోజులుగా పవిత్ర పోలీసుల విచారణ ఎదుర్కుంటుంది. హత్య కోణంలో అమెని పోలీసులు అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ అధికారులు ఆమెని చుట్టు ముట్టి విచారించడంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. దీంతో ఆమె అస్వస్తతకు గురైంది. ఈ నేపథ్యంలో కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసుపత్రిలో చేర్చినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు కొన్ని రోజుల పాటు ఎలాంటి విచారణ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఆమె తరుపు న్యాయవాది తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కోర్టులో పిటీషన్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పవిత్ర ఇవ్వాల్సిన సమాచారం దాదాపు పోలీసులకు అందించిదని తెలుస్తోంది. రేణుకాస్వామి తన పట్ల అసభ్య పదజాలంతో పెట్టిన పోస్టులను చూపించడం, ఆ విషయం ప్రియుడు దర్శన్ కు చెప్పడంతో ఇంత ఘోరం చోటు చేసుకున్నట్లు ఆమె వెల్లడించినట్లు వార్తలొచ్చాయి. రేణుకాస్వామి హత్య జరిగిన సమయంలో ఆమె స్పాట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గ ఆధారాలు పోలీసులు సేకరించారు. హత్య అనంతరం ఆమె నేరుగా ఇంటికెళ్లినట్లు చెబుతున్నారు. పొట్టి డ్రెస్సులో విష్ణుప్రియా మతిపోగొట్టే గ్లామర్ ఆరోజు ఆమె ధరించిన దుస్తులు, చెప్పులు, దాడి చేసిన చెప్పును పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కోపంతో రేణుకాస్వామిపై తొలుత దాడి చేసిందని పవిత్ర అని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాతే మిగతా వారంతా అతడిపై మూకుమ్మడిగా దాడికి తెగబడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసు విచారణ ప్రారంభమైన తర్వాత నిందితుల్లో ఒకరి తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే దర్శన్ మేనేజర్ కూడా సూసైడ్ చేసుకున్న సంగతి తెలిసిందే.

> ఉదయం నుంచి సాయంత్రం వరకూ అధికారులు ఆమెని చుట్టు ముట్టి విచారించడంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. దీంతో ఆమె అస్వస్తతకు గురైంది. ఈ నేపథ్యంలో కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసుపత్రిలో చేర్చినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు కొన్ని రోజుల పాటు ఎలాంటి విచారణ చేసే అవకాశం లేదని తెలుస్తోంది.



తూఫాన్

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

మలైకా అరోరా